- **దిగుబడి:** మొత్తం మొక్కల దిగుబడి 2-3 సార్లు సేకరించిన ఎకరానికి 1200 కిలోల నుంచి 1500 కిలోల ఎండ బెట్టిన ఔషధం లభిస్తుంధి.
- **గమనిక :** నేల స్వాభావం, వాతావరణం పరిస్థితులు, మార్కెట్ సరళి ఆర్ధికాంశాలను ప్రభావితం చేస్తాయి.
- **ఉపయోగములు :** ఈ మొక్కలో ఆండ్రోగ్రాపాలాయిడ్స్ అనే చేదు రసాయనం ఉంటుంది. జ్వరం, మలేరియా జ్వరం, క్రిముల నివారణ, చర్మ వాధులు, మధుమేహ వ్యాధి, గుండె జబ్బుల నివారణలోను ఉపయోగిస్తారు.


తెలంగాణ రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు

6వ అంతస్థు, TSGLI బిల్డింగ్, తిలక్ రోడ్, ఆబిడ్స్, హైదరాబాదు - 500 001.
ఫోన్ : +91 40 66364094, 24764096. website : www.tsmpb.in
E-mail : tsmapb@gmail.com


# నేలవేము సాగు వివరములు

## (అండ్రోగ్రాఫీస్ పానిక్యులేట)



| | |
|---|---|
| సాధారణ నామము | : కాలమేఘ్ |
| శాస్త్రీయి నామము | : అండ్రోగ్రాఫీస్ పానిక్యులేట |
| కుటుంబము | : అకాంథేసీ |
| ప్రాంతీయ నామము | : నేలవేము |
| వాణిజ్యనామము | : కాలమేఘ్ |
| ఉపయోగపడు భాగములు | : పూర్తి మొక్క |

తెలంగాణ రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ

# నేలవేము

## (ఆండ్రోగ్రాఫిస్ పానిక్యులేట)

- **పరిచయము:** ఆండ్రో గ్రాఫిస్ పానిక్యులేట అనే శాస్త్రీయ నామం కలిగిన ఈ మొక్క అకాంథేసీ కుటుంబానికి చెందుతుంది. ఇది చేదుగా ఉండే వార్షిక గుల్మం నిటారుగా 50 సెం.మీ. నుంచి 1 మీటరు ఎత్తు వరకు పెరుగుతుంది. కాండం శాఖోప శాఖలుగా ఉంటుంది. అభిముఖ పత్రాలు, చిన్న పత్ర వృంతం ఉంటుంది. ఫలాలు గెలులుగా క్యాప్సూల్ కారంలో లేదా అండాకారంగా ఉంటాయి. విత్తనాలు ఒక్కో ఫలంలో సుమారు 12 ఉంటాయి. అవి గోధుమ వర్ణం లో లేదా పసుపు రంగులో ఉంటాయి.



- **వ్యాప్తి :** సహజంగా విత్తనాలు విస్తారంగా వెదజల్లబడటం ద్వారా వీటి వ్యాప్తి జరుగుతుంది. భారతదేశం, బంగ్లాదేశ్, చైనా, శ్రీలంక థాయిలాండ్ దేశాలలో వ్యాప్తి చెంది ఉంది. భారతదేశంలో అస్సాం, బీహర్, కర్నాటక, కేరళ, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని కొన్ని ప్రాంతాలలో వ్యాప్తి చెంది ఉంది.

- **నేలలు:** లోమ్ నేలలు ఎర్ర నేలలు, ఇసుక కల్గిన లోమ్ నేలలు, బంజరు భూముల్లో ఒక మోస్తరు సారంగల వివిధ రకాల నేలల్లో దీన్ని విస్తారంగా సాగుచేయవచ్చును.

- **ఉష్ణోగ్రతలు :** తగినంత సూర్యరశ్మితో పాటు వేడి, తేమతో కూడిన వాతావరణం అనుకూలం ఉష్ణోగ్రతలు 10 నుంచి 40° సెంటిగ్రేడ్

- **పంటకాలము :** జూన్, జులై మాసాలలో విత్తనము విత్తుకోవచ్చు. పంటకాలము 180 రోజులు

- **విత్తన మోతాదు :** నర్సరీ బెడ్ సైజు 3x1.5x0.15 మీటర్లు ఏర్పాటు చేసుకొని 20 కిలోల పశువుల ఎరువు మెత్తగా చేసుకొని బెడ్‌లలో వేసు కోవాలి. 400 గ్రాముల విత్తనములను 5 సెం.మీ. అంతరములో వరుస లైన్లలో చల్లుకోవాలి. 8-10 రోజులలో విత్తనములు మొలకెత్తుతాయి.

- **విత్తే దూరం :** 45 నుండి 50 రోజుల తరువాత 0.30x0.45 మీటర్ల అంతరంతో నారు మొక్కలను పొలంలో నాటుకోవాలి. నేరుగా విత్తనములను పొలంలో వేసుకొనుటకైతే ఎకరానికి 800 గ్రాముల విత్తనములు అవసరమవుతాయి.

- **ఎరువులు :** ఎకరానికి 3-5 టన్నుల బాగ కుల్లిన పశువులఎరువు అవసరమౌతుంది.

- **అంతర కృషి :** మొక్కబాగనాటు కోవలంటే ఒకటి, రెండు దఫాలుగా కలుపు తీయడం, మట్టి త్రవ్వి పెళ్లగించడం అవసరం. మొక్కలు నాటుకొన్నా వర్షకాలంలో బాగుపెరుగుతాయి.

- **సస్యరక్షణ :** నేలవేము పంటకు ఆశించదగు తెగుళ్ళ గాని, వ్యాదులు గాని సాధరణంగా ఏమి లేవు.

- **పంట సేకరణ :** పంటనాటిన 90 రోజుల నుంచి 120 రోజుల తరువాత పంట పూతకు వచ్చు దశలో భూమి నుంచి 10 నుండి 15 సెం.మీ. ఎత్తులో మొక్కలను కత్తిరించుకోవాలి. తరువాత రెండవ సారి పంటను సేకరించు కోవచ్చు ఈవిధంగా ఒక సంవత్సరములో 2 నుంచి 3 సార్లు పంటను సేకరించుకోవచ్చు. మొత్తం మొక్కలను సమూలంగా సేకరించుకోవాలంటే పంట నాటిన 6 నెలల తరువాత సేకరించుకోవాలి. వీటిని నీడన ఆరబెట్టు కొని బాగ ఆరిన తరువాత ప్యాక్ చేసుకోవాలి.